క్లుప్తంగా

క్రీడా సామగ్రి అందజేత

మల్హర్: మండలంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ డైరెక్టర్ మడుపతి ప్రభాకర్ క్రీడా సామగ్రిని బహూకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్క భాస్కర్‌రావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.25వేల విలువ గల బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్ ఆట వస్తువులతో పాటు మెడికల్ కిట్స్‌ను అందించి నట్లు వెల్లడించారు. పాఠశాలకు క్రీడా సామగ్రిని అందించిన సొసైటీ అధ్యక్షుడు పన్నెల జనార్దన్, చైర్మన్ పర్సా శ్రీనివాస్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాగ్ ఫిల్లింగ్ పనుల పరిశీలన



పలిమెల: మండలంలోని దమ్మూరు పంచాయతీలో నిర్వహిస్తున్న నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాన్ని బుధవారం ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి పరిశీలించారు. బ్యాగ్ ఫిల్లింగ్ పనులను త్వరగా పూర్తి చేసి గింజలు నాటాలని సిబ్బందికి సూచించారు. సకాలంలో గింజలు నాటితే హరితహారం సమయం నాటికి మొక్కలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పాల్, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన లారీ



కాటారం: మండల కేంద్రానికి సమీపంలో మంథని రహదారి వైపు మంగళవారం రాత్రి కారును లారీ వెనకనుంచి ఢీ కొట్టింది. వివరాలిలా ఉన్నాయి.. ఆదిలాబాద్ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అని రాసి ఉన్న కారు కాటారం వైపు నుంచి మంథని వైపుగా వెళ్తుంది. ఇదే క్రమంలో వెనుక నుంచి లారీ బలంగా ఢీ కొట్టడంతో కారు రోడ్డు పక్కన గల పత్తి చేనులోకి దూసుకుపోయింది. వెనుక భాగం నుజ్జునుజ్జు అయింది. లారీ కారును ఢీ కొట్టి వేగంగా వెళ్లిపోయినట్లు తెలిసింది. కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



మొగుళ్లపల్లి: ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం మెట్టుపల్లి గ్రామానికి చెందిన గజ్జి శ్రీనుకు చెందిన ఎద్దు మేత మేసుకుంటూ వ్యవసాయ బావికి వెళ్లే సర్వీస్ వైర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని, విద్యుత్ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

పరామర్శ

రేగొండ(కొత్తపల్లిగోరి): మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొండ చందర్ కుమార్తె చిత్ర అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి బుధవారం పరామర్శించారు. ఆమె వెంట సర్పంచ్ అంబాల చందు, నాయకులు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ



మహదేవపూర్: మండల కేంద్రంలో జాతీయ రాహదారిపై బొమ్మపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై 2 భావనిసేన్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు చేపట్టారు. రాహదారి వెంట వచ్చిన వాహనాలను తనిఖీలు చేసి సరైన పత్రాలు ఉన్న వాహనాలను వదిలిపెట్టి పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

రేషన్‌షాపు ..

మహదేవపూర్: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం సమీపంలోని రేషన్ షాప్ నంబర్ 2ను బుధవారం తహసీల్దార్ లక్ష్మీరాజయ్య తనిఖీ చేశారు. రేషన్ షాప్‌లోని ఈపీఓఎస్ మిషన్ ప్రకారం 1.30 క్వింటాళ్ల బియ్యం ఎక్కువగా ఉన్నాయని, ఈ బియ్యం ప్రజలకు పంచకుండా ఉండటంతో సివిల్ సప్లయీస్ రూల్స్ ప్రకారం సదరు రేషన్ డీలర్ శ్రీధర్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

ఉచిత ప్రయాణాన్ని సవరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు



చిట్యాలలో..

భూపాలపల్లి రూరల్: మహలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు కల్పిస్తున్న ఉచిత ప్రయాణంలో నిబంధనలు సవరించాలని భూపాలపల్లి మండల ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు కొత్తూరి రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో చాలా అనర్థాలు, నష్టాలు ఉన్నాయని, ఉచిత ప్రయాణాన్ని సవరించాలన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణాన్ని కల్పించాలన్నారు. ఉద్యోగస్తులకు ఉచిత ప్రయాణం నుంచి మినహాయించాలన్నారు. దీంతో ఆర్టీసీకి సగం నష్టం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు దొమ్మటి రవీందర్, గుండ్ల ఓంకార్, బొజ్జపెల్లి మహర్షి, బండారి దశరథం, మొకిడి అశోక్, సుభాష్ , సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలని డీఎస్‌పీ మండల కమిటీ నాయకుడు శీలపాక నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు ఉన్న పేద మహిళలకే ఉచిత ప్రయాణం కల్పించాలన్నారు. ధనవంతులైన మహిళలకు, ఉద్యోగస్తులకు ఉచిత ప్రయాణం పెట్టడం సరికాదన్నారు. అదే విధంగా ఆర్టీసీ బస్సుల్లో తెల్లరేషన్ కార్డు కలిగిన ఇంటి యజమానికి ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉచిత ప్రయాణంతో ఆటో కార్మికులు నష్టపోతున్నారన్నారు. ఆటో కార్మికులందరికీ నెలకు రూ.3వేల ఆర్థిక సహకారం అందించాలన్నారు. అనంతరం తహసీల్దార్ సుమన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్ల అశోక్, నేరెళ్ల రమేష్, పర్లపెల్లి కుమార్, పుల్ల వెంకటేష్, పుల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లిలో



మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలని కోరుతూ డీఎస్‌పీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ సభ్యుడు జన్నే లక్ష్మణ్, దూడపాక శ్రీకృష్ణ, నేరెళ్ల జగపతి ,మనోహర్, గణేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లోనే పౌష్టికాహారం



అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

భూపాలపల్లి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పౌష్టికాహారం అందుతుందని గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకొని పౌష్టికాహాన్ని తీసుకోవాలని నాగారం సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలోని సెంటర్ 1 లో అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందని, ఆధునీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంగొండ వినోదసాయికుమార్, కార్యదర్శి రాములు, అంగన్‌వాడీ టీచర్లు రజిత, సరిత, రజిత, భారతి, రమా, పిల్లల తల్లులు శిరీష, మమత, పద్మ, సారక్క తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సత్యనారాయణ

రేగొండ: బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్ ఎంపీటీసీ గండు కుమారస్వామి, రామన్నగూడెం తండా ఎంపీటీసీ శనిగరపు వెంకన్న, దామరంచపల్లి ఎంపీటీసీ భర్త బోట్ల రవిసామ్రాట్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు పున్నం రవి, పుల్లూరి బాబురావు, పట్టెం శంకర్, దుగ్యాల రాజేశ్వర్‌రావు, చిగురుమామిడి కుమారస్వామి, మొట్టె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మరికొందరు ఎంపీటీసీలు కూడా..

మండలంలో 17 మంది ఎంపీటీసీ సభ్యులుండగా 13 మంది బీఆర్‌ఎస్, నలుగురు కాంగ్రెస్ సభ్యులున్నారు. మంగళవారం ఇద్దరు ఎంపీటీసీలతో పాటు, ఎంపీటీసీ భర్త కాంగ్రెస్‌లో చేరడంతో వారి బలం 7కు పెరిగింది. మరికొద్ది రోజుల్లో పలువురు ఎంపీటీసీలు కూడా కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం.

చేతిపంపులకు మరమ్మతు



మరమ్మతు పనులు చేయిస్తున్న రాజేష్

మంగపేట: మండలంలోని మల్లూరు, చుంచుపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు మల్లూరు ఇన్‌చార్జ్, చుంచుపల్లి పంచాయతీ రెగ్యులర్ కార్యదర్శి రాజేష్ ఆయా గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న చేతి పంపులకు మరమ్మతు పనులు చేపట్టారు. గతంలో ఆయా ప్రాంతాల ప్రజలు, మహిళలు చేతిపంపుల మరమ్మతు చేపట్టి తాగునీటి ఇబ్బందులను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శిని ఆశ్రయించారు. స్పందించిన ప్రస్తుత తాగునీటి ఇబ్బందులను పరిష్కరించడమే కాకుండా రాబోయే వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి సమస్య ఎదురయ్యే అవకాశం ఉండటంతో వెంటనే చేతి పంపుల మరమ్మతులకు అవసరమయ్యే పరికరాలను కొనుగోలు చేసి మండల పరిషత్ చేతిపంపు మెకానిక్‌తో ఆయా గ్రామాల్లో చేతిపంపుల మరమ్మతు పనులను ప్రారంభించారు. మొదటగా మల్లూరులోని 4 చేతి పంపులకు మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తెచ్చారు. రెండు రోజుల్లో చుంచుపల్లిలోని మూడు చేతిపంపులకు మరమ్మతు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మల్లూరులో నిరుపయోగంగా ఉన్న చేతిపంపులను వినియోగంలోకి తెచ్చి తాగునీటి సమస్య పరిష్కరించిన పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు, మహిళలు అభినందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి



మంగపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను మంత్రి సీతక్క బృందం బుధవారం పర్యటించి తెలుసుకుంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మంత్రి సీతక్క ప్రముఖ సలహాదారు సూరపనేని నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఓటర్లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలనే సంకల్పంతో భవిత స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ కత్తి మొగిళిగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లెపల్లి శివప్రసాద్, కోడం బాలక్రిష్ణ బృందం చుంచుపల్లి, కత్తిగూడెం, దోమెడ తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజల ద్వారా ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. మంత్రి సీతక్క తరఫున నియోజక వర్గంలో పర్యటించి సమస్యలను తెలుసుకుని మంత్రికి నివేదిక ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.

పోస్టాఫీస్‌లో కొండచిలువ



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని పోస్టాఫీస్ కార్యాలయం వెనుకకు కొండ చిలువ రావడంతో అధికారులు, సిబ్బంది పరుగులు తీశారు. బుధవారం మండల కేంద్రంలోని పోస్టాఫీసులో విధులు నిర్వర్తిస్తున్న బీపీఎంలు సాయిచరణ్, వహీద్ చూశారు. కార్యాలయం ప్రైవేట్ భవనంలో కొనసాగుతుంది. కార్యాలయం వెనకాల ముళ్లపొదలు, చెట్ల తుప్పల్లోకి కొండచిలువ రావడంతో బీపీఎంలు గుర్తించి అటవీశాఖ బీట్ అధికారి దయానంద్‌కు సమాచారం అందజేశారు. దయానంద్‌తోపాటు ఎఫ్‌బీఓలు రవికాంత్, రమేష్, బేస్ క్యాంప్ హరీశ్, నరేష్ సిబ్బందితో కలిసి కొండ చిలువను పట్టుకొని కార్యాలయానికి తరలించారు. అక్కడ పరిశీలించి అనంతరం దట్టమైన అటవీప్రాంతంలో విడిచి పెట్టినట్లు ఎఫ్‌బీఓ దయానంద్ తెలిపారు.

కిరాణా షాపులో చోరీ

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలోని కిరాణా షాపులో రూ.9 వేలు చోరీ జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బుర్ర వెంకట్రాజ్యం–రేణుక దంపతులు మంగళవారం బంధువుల ఫంక్షన్ ఉండగా ఊరుగొండకు వెళ్లారు. బుధవారం రాత్రి ఇంటికి వచ్చి తాళం తీసి చూడగా ఇంట్లోని వస్తువులతో పాటు, కిరాణం సామాను, వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. ఇంటివెనక తలుపు తీసి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూ.9 వేలు చోరీ జరిగినట్లు బాధితులు తెలిపారు.

సన్మానం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

రేగొండ(కొత్తపల్లిగోరి): మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు, భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు కుసుమ గిరిబాబులకు బుధవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతపల్లి సంతోష్, చైర్మన్ వడ్లాల గణేష్, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు గిరిధర్ కృష్ణ, రాజేందర్, చక్రధర్, కుమారస్వామి, శ్రీధర్, కోటిలింగం, దామోదర్, కల్పన, శిరీష, రజిత, రమ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణ



శిక్షణలో పాల్గొన్న బీఎల్‌ఓలు

మహదేవపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహదేవపూర్, పలిమెల మండలాల బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లకు ఓటరు నమోదు గురించి బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య మాట్లాడుతూ ఓటరు నమోదు, మార్పు చేర్పులు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు తరలిన అయ్యప్ప మాలధారులు

వెంకటాపురం(కె): మండల కేంద్రం నుంచి అయ్యప్ప స్వాములు 41 ఒక్కరోజు మండల దీక్షలను పూర్తి చేసుకొని బుధవారం శబరిమల యాత్రకు బయలుదేరారు. కార్తీక మాసంలో అయ్యప్ప మాలను ధరించిన స్వాములు 41 రోజుల పాటు కఠోర దీక్షను చేపట్టారు. అనంతరం గురుస్వాములతో ఇరుముడులు కట్టించుకొని వెంకటాపురం మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహించిన అనంతరం శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రాంబాబు, రమేష్, స్వాములు నికిల్, సాయి, తేజ ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై ఎండీ శాఖాన్

చిట్యాల: వాహనదారులు మద్యం సేవించి రోడ్డుపై వాహనాలు నడపరాదని ఎస్సై–2 ఎండీ శాఖాన్ అన్నారు. బుధవారం మండలంలోని చల్లగరిగ గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేశారు. ప్రతి వాహనాలను తనిఖీ చేసి డ్రంకైన్ డ్రైవ్ చేపట్టారు. వాహనదారులు తమ వద్ద అన్నీ ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలన్నారు. ద్విచక్రవాహన దారులు తప్పకుండా హెల్మెంట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అస్లాం జానీ, లింగన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ ప్రమోద్

పలిమెల: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగించుకోవాలని ఎంపీడీఓ ప్రకాష్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్ గ్రామస్తులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఆస్పిరేషన్ బ్లాక్‌గా గుర్తించిన పలిమెల మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నీలంపల్లి హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లోని నీలంపల్లి, ముకునూర్ గ్రామాల్లో బుధవారం భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అందించే సేవలపై వారు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రకాష్‌రెడ్డి, డాక్టర్ ప్రమోద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం అందిస్తున్న బ్యాంకు రుణాలను సద్వినియోగించుకోవాలన్నారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు మెడికల్ క్యాంప్ నిర్వహించి స్క్రీనింగ్ ర్యాపిడ్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ రఘురామన్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఎండీ మాషుక్ అలీ, సత్యనారాయణ, మరియా, సౌమ్య, ఏపీఎం రవికుమార్, సీసీ రవి, ఏఈఓ పృద్వీ, బ్యాంక్ అధికారులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సీఎఫ్‌ఎల్ కౌన్సిలర్స్ బాలకృష్ణ, రాజేష్, వీపీఓ, గ్రామస్తులు పాల్గొన్నారు.

వనదేవతల సన్నిధిలో నాయకులు



మేడారంలో మొక్కులు చెల్లిస్తున్న నాయకులు

టేకుమట్ల: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గండ్ర సత్యనారాయణరావు గెలిచిన సందర్భంగా బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు మేడారం సమ్మక్క–సారలమ్మలకు మొక్కులు చెల్లించారు. అనంతరం జాతరలో (బెల్లం) బంగారాన్ని పంచి ఆనందం వ్యక్తం చేశారు. మేడారానికి తరలిన వారిలో బండపల్లి సర్పంచ్ నామని రాజేందర్, వెల్లంపల్లి ఉప సర్పంచ్ కూర వెంకటరాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, మాజీ సర్పంచ్‌లు అరకొండ రాజయ్య, తిప్పిరెడ్డి క్రిష్టారెడ్డి, నాయకులు దాసారపు సదానందం, వీరయ్య, కిరణ్‌రావు, పొన్నం సాంబయ్య, పొల్సాని దేవేందర్‌రావు, తదితరులు ఉన్నారు.

ఐదో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కాటారం: కాటారం మండలం దామెరకుంట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి గాను ఐదో తరగతిలో ప్రవేశం కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ విజయ లలిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, జనవరి 6వ తేది వరకు దరఖాస్తు గడువు ఉందన్నారు. రూ.100 చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

చిట్యాల: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024–25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు అర్హత కలిగిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి గొల్కొండ భిక్షపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు జనవరి 6 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీల మండల కమిటీ



సమావేశంలో పాల్గొన్న ఆర్‌ఎంపీలు, పీఎంపీలు

చిట్యాల: ఆర్‌ఎంపీ, పీఎంపీల మండల కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా కాసర్ల దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా బూర రాజు, ఉపాధ్యక్షులుగా జన్నం దుర్గేంద్రాచారి, కోశాధికారిగా పడిదల రాజు, గౌరవ అధ్యక్షుడిగా గోల్లపల్లి రవీందర్, సభ్యులుగా ఎండీ షరీఫ్, రజాక్, గుర్రం శ్రీనివాస్, కొలిపాక ప్రభాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

పిరమిడ్ ధ్యాన జ్యోతితో ర్యాలీ



ధ్యాన జ్యోతితో మహిళలు

మహదేవపూర్: మండల కేంద్రంలో పిరమిడ్ ధ్యాన జ్యోతితో ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ ర్యాలీలో ధాన్యం, శాఖాహారం గురించి కరపత్రాలను పంచారు. డిసెంబర్ 21 నుంచి కడతాల్ శ్రీశైలం రోడ్‌లో జరుగబోయే ధ్యాన మహాయాగానికి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణ పిరమిడ్ మాస్టర్లు రహీమ్, రామకృష్ణ, రాజు, విఠల్, వరప్రసాద్, చంద్రమౌళి, సునీత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



సైక్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న వెంకన్న

ములుగు/ములుగు రూరల్: క్రీడల్లో గెలుపోటములు సహజ మని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లాకేంద్రంలో సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోరక అ శోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైక్లింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపా ల్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఆధ్యా గ్రూప్ ఎండీ స్వరూప చేతుల మీదుగా బహుమతులను అందించారు. జిల్లా స్థా యిలో గెలుపొందిన వారు సిద్దిపేట జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు హాజరవుతారన్నారు. అండర్ –14లో శ్రీనివాస అండర్ –16లో గణేష్, అండర్ –18 అవినాష్‌లు మొదటి స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సంగ చేరాలు, రంజిత్, రేవంత్, మోహన్ లాల్, రమేష్, ఆనంద్, నరేష్ పాల్గొన్నారు.